క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత



కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలం కూచిపూడి సచివాయం పరిధిలోని దుర్గానగర్‌లో ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన పాగోలు శ్రీనివాసరావు కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10 వేలను మట్టి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈవో ఐ భవాని ఆదేశాల మేరకు జూనియర్ అసిస్టెంట్ ఏ ఫణికుమార్ నగదుని మృతిని భార్య పాగోలు వెంకటేశ్వరమ్మకు శుక్రవారం అంజేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



ముదినేపల్లి రూరల్ : పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థీ మధ్యాహ్న భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కె.నరేష్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని వైవాక ఎంపీయూపీ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులంతా విధిగా మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. మెనూ సక్రమంగా అమలు చేస్తూ సరైన పర్యవేక్షణ చేపడితే విద్యార్థులంతా భోజనం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రాథమిక విద్యార్థులకు కొన్ని సబ్జెక్టులపై ఉన్న భయాలను తొలగించే విధంగా సులభశైలిలో బోధన చేయాలన్నారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

దోమల నివారణ మందు పిచికారీ

ముదినేపల్లి రూరల్ : స్థానిక పంచాయతీ పరిధిలో దోమల నివారణ మందును శుక్రవారం పిచికారీ చేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి డ్రెయిన్లు, మురుగుబోదెలు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు లక్ష్యంగా చేసుకొని మలాథియన్ అనే మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ మట్లాడుతూ గ్రామంలో విషజ్వరాలు ప్రబలుతున్న కారణంగా ముందస్తు జాగ్రత్తగా మందును పిచికారీ చేస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులు సైతం తాము నివాసముండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

4 నుంచి సుబ్బారాయుడి పవిత్రోత్సవాలు

ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 4 నుంచి 6 వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ కౌంతి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య శుక్రవారం తెలిపారు. మొదటి రోజు సోమవారం ఉదయం స్వామివారి సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. 6న స్వామి వారి మాసకల్యాణం జరుగుతుందన్నారు. ఈ కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.1516 రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్ర శర్మ, గూడురు రామకృష్ణశర్మ, కోట శివశంకర శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

కౌలు రైతులకూ 'రైతు భరోసా'

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ఐనపూరులో గడప గడపకు మన ప్రభుత్వం



ఐనపూరులో నూతనంగా మంజూరైన పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. అటవీ, దేవదాయ భూములు సాగుచేసుకొనే రైతులకు కూడా రైతు భరోసా అందిస్తున్నట్లు చెప్పారు. కౌలు దారులకు పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రం(సీసీఆర్సీ) కార్డులు జారీ చేసి, ప్రభుత్వ పథకాలన్నీ అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఐనపూరు గ్రామంలో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వ' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అనిల్ కుమార్ ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందజేశారు. గత నాలుగేళ్లగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు కావాలని కోరగా, అర్హులందరికీ స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్గత రోడ్ల అబివృద్ధికి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఐనపూరు అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం పరిపాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో రైతులంతా మద్దతుగా నిలవాలని కోరారు. తొలుత ఈ నెలలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచ్ కొండా జయలక్ష్మి, ఎంపీటీసీ వీర్ల ఆదిశేషు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు తమ్మా అప్పిరెడ్డి, అక్కినేని సతీష్, గ్రామ పార్టీ కన్వీనర్ కొండా బసివిరెడ్డి, పార్టీ నాయకులు తమ్మా రాజగోపాలరెడ్డి, తమ్మా శేషిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కోటేశ్వరరావు, సునీల్, అరుణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ జలకళతో ఎంతో మేలు

పామర్రు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి తెలిపారు. గ్రామంలో స్థానిక చాట్ల మస్తార్‌రావు పొలంలో జలకళ పథకంలో భాగంగా ఉచిత బోర్ ఏర్పాటు పనుల కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బీడు భూములను సైతం సాగు భూములుగా చేసేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. రైతులకు ఏవిధమైన ఖర్చు లేకుండా పూర్తి స్థాయిలో ప్రభుత్వమే భరించి ఈ బోరులను ఏర్పాటు చేస్తుందన్నారు. ఒకొక్క బోర్ ఏర్పాటుకు సుమారు రూ.6 లక్షల వరకు నిధులను వెచ్చిస్తున్నారు. బోర్‌తో పాటుగా మోటార్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ ఉప సర్పంచ్‌లు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వర రెడ్డి, జె.దివ్య, ఎంపీడీవో వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్



కూచిపూడిలో పింఛన్ అందజేస్తున్న సర్పంచ్, అధికారులు

కూచిపూడి(మొవ్వ): కొత్తగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుకను శుక్రవారం పంపిణీ ప్రారంభించారు. మొవ్వ మండలంలో 145 కొత్త పింఛన్‌లు మంజూరవగా కూచిపూడి సచివాలయ పరిధిలోని 13 పింఛన్లను గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఈవోపీఆర్‌డీ వీర్ల సీతారామరాజు మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తు చేసుకున్న పింఛన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, 2వ తేదీ సాయంత్రానికి వెరిఫికేషన్ పూర్తి చేసి 3వ తేదీన అర్హులైన వారికి అందచేశాస్తామని తెలిపారు. ఈ మేరకు ఆదేశాలు ఉన్నతాధికారుల నుంచి అందాయని, ప్రస్తుతం పింఛన్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాదర్శి ఇస్తావత్ భవాని, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఈ ఉమామహేశ్వరరావు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

పామర్రు: సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు గ్రామంలోని ప్రజా ప్రతినిధులతో అనుబంధంగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందించేలా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలోని డ్రెయిన్‌లను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయించాలని, వాటర్‌ట్యాంక్‌లను శుభ్రం చేయించి క్లోరినేషన్ తాగునీటిలో కలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీడ్పిటీసీ కె.స్వరూపరాణి, వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, కో ఆప్షన్‌సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, కాకొళ్ల రాజ్యలక్ష్మి,కె నామమల్లేశ్వరరావు, ఎంపీడీవో వై.రామకృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ ప్రమీల, పలు గ్రామాల సర్పంచ్‌లు కార్యదర్శిలు పాల్గొన్నారు.

పామర్రు: వైఎస్సార్ సీపీ కృష్ణా జిల్లా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, కారుమంచి నాగమల్లేశ్వరరావులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, ఎంపీటీసీలు శాలువాలతో, పుష్పమాలలతో వారిని ఘనంగా సన్మానించి అభినందించారు.

ఘనంగా ఎల్ఐసీ 67వ వార్షికోత్సవం



గుడివాడ టౌన్: భారతదేశంలోనే కాక ప్రపంచదేశాలలో నెంబర్ 1 స్థానంలో నిలిచిన సంస్థ ఎల్ఐసీ అని బ్రాంచ్ మేనేజర్ సత్యన్నారాయణ అన్నారు. స్థానిక మందపాడు గేట్ వద్ద ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో 67వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 13 లక్షల పైచిలుకు ఏజెంట్లు ఉన్న ఏకైక సంస్థ అన్నారు. భారత ప్రజల జీవితానికి నమ్మకం కలిగించి, వారి సొమ్ముకు భద్రత ఇస్తున్న సంస్థ ఎల్ఐసీ అన్నారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ



పామర్రు: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. పెరిగిన విద్యుత్‌చార్జీలు, నిరుద్యోగం, అధిక ధరలకు వ్యతిరేకంగా పామర్రు గ్రామంలోని తోట, విష్ణాలయం తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేశారు. సంతకాల సేకరణ చేశారు. అనంతరం పామర్రు–4 సచివాలయంలో వినతి పత్రాన్ని వెల్ఫేర్ అసిస్టెంట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంల సీపీఎం నాయకులు మాదల వెంకటేశ్వరరావు, ఓ గంగాధర ప్రసాద్, ఐ.రాజు, ముళ్లపూడి విల్సన్, కాటూరి నాగభూషణం, కొడమంచిలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చౌక్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఐక్యవేదిక సభ్యులు

గుడివాడ టౌన్: పట్టణంలో ప్రత్యేక అంబేడ్కర్ చౌక్ ఏర్పాటు చేసి అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చులతో ప్రతిష్ఠించాలని పట్టణ దళిత ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్థాయికి తగిన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో శుక్రవారం ఐక్యవేదిక నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. నాయకులు మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా స్థానిక కోతిబొమ్మ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగిస్తున్న నేపథ్యంలో దానికి ప్రత్యామ్నాయంగా ఆయన స్థాయికి తగ్గ కాంస్య విగ్రహాన్ని సరైన స్థలంలో ఏర్పాటు చేయాలని కోరారు. బస్టాండ్ ఎదురుగా గానీ, ఇతర ఏదైనా ప్రముఖ స్థానంలో నిర్మించాలన్నారు. పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకర్, దారం కరుణాకర్, వేల్పుల నాగబాబు, మెండా చంద్రపాల్, అత్తాటి సాల్మన్, కొదమల గంగాధర్, మెండు జోజిబాబు, మరియబాబు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘానికి నూతన కమిటీ



విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల కమిటీ

పమిడిముక్కల: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా బండ్రపల్లి యేబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరంకిలాకులో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు కే రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల నూతనకమిటీని ఎన్నుకొన్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పాతూరి చంద్రపాల్, కార్యదర్శిగా బొల్లా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎం.సుదర్శన రావు, జి.నాగేశ్వరరావు, జి.కృష్ణమూర్తి, ఎ.వెంకటేశ్వరరావులను, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.యానాదిరావు, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.శ్రీలక్ష్మి, పి.జయకుమారి,ట్రెజరర్‌గా ఎం.కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వై.దుర్గారావులు నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించి కమిటీని ఘనంగా సత్కరించారు. సంఘం జిల్లా నాయకులు సీహెచ్ ఆశీర్వాదం, శంకరరావులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు కృషి



మాట్లాడుతున్న పెదమద్దాలి సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారి

పెదమద్దాలి(పామర్రు): మండల పరిధిలోని పెద మద్దాలి గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ పరిధిలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పెదమద్దాలి సెక్టార్ సూపర్‌వైజర్ ఎస్.విజయకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలకు 'పోషన్ మహా' కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రతి నెలా రేషన్ అందిస్తూ వారి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకుంటూ తగు విధమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. మెరుగైన పోషక విలువలుగల పదార్థాలను అందించి ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఉదయ్‌కిరణ్, గ్రామస్తులు, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలు శ్రేయస్కరం

పమిడిముక్కల: పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని సర్పంచ్ నందమూడి వీరమ్మ అన్నారు. 6 నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని, 7వ నెల నుంచి తల్లి పాలతో పాటు అదనపు ఆహారం కొనసాగించాలన్నారు. మంటాడ–5 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మోపర్రు(పెదపారుపూడి): మండలంలోని మోపర్రు గ్రామంలోని అంగన్‌వాడీలో శుక్రవారం పోషకాహార మాసోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. వెంట్రప్రగడ పీహెచ్‌సీ వైద్యులు బీవీఆర్ సందీప్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు చిన్నతనం నుంచే పోషక విలువ కలిగిన ఆహార పదార్థాలు అందించటం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలుగా మారతారన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలు అందిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. గ్రామ సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మండవల్లి: మద్యానికి బానిసై డబ్బులు వృథాచేస్తున్నావని భార్య అడిగినందుకు భర్త పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన ఇది. మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన ముళ్లపూడి శ్రీనివాసరావు (39) మద్యానికి బానిసై డబ్బులు వృథా చేస్తున్నావని భార్య రమాదేవి అడిగింది. దీంతో గతనెల 26న పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. గమనించిన భార్య చుట్టు పక్కల వారి సాయంతో కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లింది. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున శ్రీనివాసరావు మృతి చెందినట్టు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

సర్వే సత్వరమే పూర్తిచేయాలి



ముదినేపల్లి రూరల్ : మండలంలో స్వామిత్ర సర్వే సత్వరమే పూర్తిచేయాలని ఎంపీడీఓ పి.మల్లీశ్వరి కోరారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని సచివాలయాల కార్యదర్శులు, పంచాయతీ అధికారులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సచివాలయాల కార్యదర్శులు స్పందించి సర్వే పూర్తికి సహకరించాలన్నారు. ఈవోపీఆర్డీ విజయసారధి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం
కొల్లేటికోట, కైకలూరు మండలం, ఏలూరు జిల్లా
టెండర్ కం బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు 1. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు వచ్చు భక్తులకు షామియానా వంట పాత్రలు సప్లై చేయు లైసెన్స్ హక్కునకు, 2. భక్తులచే సమర్పించబడు తలనీలాలు ప్రోగుచేసుకొనుపోవు లైసెన్స్ హక్కునకు, 3. భక్తుల పాదరక్షలు భద్రపరచి రుసుము తీసుకొను లైసెన్స్ హక్కునకు గాను ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రకారంగా టెండర్ కమ్ బహిరంగ వేలం పాట సదరు ఆలయ ప్రాంగణంలో ది. 13-09-2023 తేదీ బుధవారం మధ్యాహ్నం గం॥ 3-00 లకు శ్రీ తనిఖీ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు కార్యనిర్వహణాధికారి వారి సమక్షంలో రెవెన్యూ దేవదాయ ధర్మదాయ శాఖ G.O.Ms. No. 426 తేది. 9-11-2015 ప్రకారం టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు జరుపబడును.

వ. నెం.	వివరం	పాట కాలపరిమితి	దరావత్తు మొత్తం రూ.లో
1.	శ్రీ అమ్మవారి దేవస్థానమునకు వచ్చు భక్తులకు షామియానా వంట పాత్రలు సప్లై చేయు లైసెన్స్ హక్కునకు	ది. 18-10-2023వ తేదీ నుండి ది. 17-10-2025వ తేదీ వరకు	రూ. 25,000/-
2.	భక్తులచే సమర్పించబడు తలనీలాలు ప్రోగుచేసుకొనుపోవు లైసెన్స్ హక్కునకు	ది. 01-11-2023వ తేదీ నుండి ది. 31-10-2025వ తేదీ వరకు	రూ. 5,000/-
3.	శ్రీ అమ్మవారి దేవస్థానమునకు వచ్చు భక్తుల పాదరక్షలు భద్రపరచి రుసుము తీసుకొను లైసెన్స్ హక్కునకు	ది. 19-11-2023వ తేదీ నుండి ది. 18-11-2025వ తేదీ వరకు	రూ. 5,000/-

గమనిక: పైన తెలిపిన టెండర్ కం బహిరంగ వేలం పాటలకు సంబంధించిన పూర్తి వివరములు దేవస్థానం కార్యాలయం పనివేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

శ్రీ అమ్మవారి సేవలో

కొల్లేటికోట
ది. 01-09-2023


శ్రీ పులవర్తి లక్ష్మణ్, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

సం/- కె.వి. గోపాలరావు, కార్యనిర్వహణాధికారి, ఫోన్ : 97059 27116

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

గుడివాడ టౌన్: శ్రావణమాసం మూడో శుక్రవారం పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయాలను దర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానంలో పార్వతీదేవి అమ్మవారిని గాజులతో అలంకరించారు. పుణ్యత్వానికి గాజులు సూచికగా ఈ అలంకరణ చేపట్టామని ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు. స్థానిక నీలామహల్ రోడ్‌లో వేంచేసియున్న విజయదుర్గ దేవస్థానంలో అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరించి భక్తుల దర్శనానికి ఉంచామని అర్చకుడు పునీత్‌శర్మ తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.

కొండలమ్మ సన్నిధిలో వరలక్ష్మీ వ్రతాలు



సామూహిక వ్రతాలను నిర్వహిస్తున్న మహిళలు

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రతాలను చేపట్టారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు విచ్చేసి వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, కమిటీ ధర్మకర్తలు, ఆలయ అర్చకుడు శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: శ్రావణమాసం మూడో శుక్రవారం కావడంతో ఆలయాల్లో విశేష కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక విజయవాడ రోడ్డులోని వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో విశేష కార్యక్రమాలను చేశారు. తొలుత అమ్మవారికి పంచామృతాలతో, నదీ జలాలతో ప్రత్యేకంగా అభిషేకాలను చేశారు. అనంతరం ఆలయంలో వాస్తు హోమం చేసి అమ్మవారికి ప్రత్యేకంగాపూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో కొలిచారు. ఆలయంలో పూజలను అర్చకులు ముత్తేవి మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు బొగ్గరపు సాయి బాబు పాల్గొన్నారు. స్థానిక విష్ణాలయం, సోమేశ్వరస్వామి ఆలయంలో, అంకమ్మతల్లి ఆలయంలో విశేషపూజలను నిర్వహించారు.

మండవల్లి: స్థానిక భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబ అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజలు అర్చకులు గూడూరు శ్రీనివాసరావు నిర్వహించారు. అమ్మవారిని రూ.500, రూ.100, రూ.50 నోట్లతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, ఎండోమెంట్స్ కార్య నిర్వాహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ



పెదగొన్నూరులో దివ్యాంగ బాలికకు పింఛను అందిస్తున్న ఎంపీపీ రామిశెట్టి

ముదినేపల్లి రూరల్ : పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగనన్న ప్రథమ ప్రాధ్యానత ఇస్తున్నట్టు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెదగొన్నూరులో నూతన పింఛన్లను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల ద్వారా అనర్హులకు సంక్షేమ పథకాలు అందజేసినట్టు విమర్శించారు. మండలంలో 173 మందికి నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయన్నారు. సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మలచర్ల ఏసు, సొసైటీ అధ్యక్షుడు శ్రవణం పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, గ్రామశాఖ అధ్యక్షుడు కోటప్రోలు వెంకటసుబ్బారావు, నాయకులు బత్తుల ప్రసాద్, దుర్గ, మడల లక్ష్మి, వలంటీర్లు, పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ మెండా ఝాన్సి కొత్త పింఛన్లు 13 మందికి పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, వార్డు సభ్యులు దూసనపూడి నాంచారయ్య, గుడివాడ మురళి, బొమ్మనబోయిన స్వాతి , వలంటీర్లు పాల్గొన్నారు.

పట్టణానికి 554 కొత్త పింఛన్ల మంజూరు

గుడివాడ టౌన్: పట్టణానికి చెందిన 554 మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి చేతుల మీదుగా శనివారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తామని ఆయన వివరించారు.

జమిదింటకుర్రు(పెదపారుపూడి): మండలంలోని జమిదింటకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పుణుకొల్లు శివరామప్రసాద్ కొత్తగా వచ్చిన పింఛన్లు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లతో ఎంతో మంది పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

కైకలూరు: సీఎం వైఎస్ జగన్ పాలనలో ఉదయం పొద్దు పొడవకముందే పింఛన్లు ఇంటింటికీ తలుపుతట్టి మరీ వలంటీర్లు పంపిణీ చేస్తున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. మండలంలో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండలంలో 252 కొత్త పింఛన్లకుగాను కైకలూరు పంచాయతీలో 57 కొత్త పింఛన్లు అందించారు. జెడ్పీటీసీ కురేళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, మహమ్మద్ జహీర్, మూడేళ్ల శశికళ, రవిప్రకాష్, గౌరి నాయుడు పాల్గొన్నారు.